# పాతగూడు

: పైడిపాటి సుబ్బరామశాస్త్రి :

పర్వతాలు మరీ బొగ్గునలుపూ తారునలుపూ కాకపోయినా మొత్తంమీద నలుపే. అలా ఎంతయినా అంటే వాళ్ళ అమ్మ తులశమ్మ ఒప్పుకునేది కాదు. చామనఛాయఅనేది. పర్వతాలు తండ్రి పోయిన దగ్గరనుండీ పిల్లవాణ్ణి పెంచి పెద్దవాణ్ణిచేసింది. కుందేరుకు దగ్గరగా ఉన్న కంకిపాడులోనూ, తర్వాత విజయవాడలోనూ వాడికి చదువు చెప్పించి మొత్తంమీద గ్రాడ్యుయేట్ అనిపించింది. ఒక యింటివాడిని చేస్తే తన బాధ్యత తీరిపోతుందనుకుంది. మేనమామకూతురు 'శాంతి' అయితే మంచి పిల్లేకాని, చదువుకున్నదేకాని, మనిషిలో ఆకర్షణ తక్కువ. పైగా వాళ్ళవాళ్లు కట్నమూ ఇవ్వగలవాళ్ళుకాదు. పర్వతాలు పెద్ద అందగాడు కాకపోయినా, అతనికి అందగత్తె అయిన భార్య మాత్రంకావాలి. లేదా సమృద్ధిగా కట్నం ఇచ్చేవాళ్లు కావాలి. రెండూ కుదిరితే మరీ మంచిది. తులశమ్మ శాంతిని చేసుకోమంటే "ఈ దేశవాళీసరుకు నాకక్కరలేదు, పొ"మ్మన్నాడు." గంతకుతగ్గ బొంతఅని ఎవరినో ఒకరిని చేసుకోవాలి కాని పేర్లు పెట్టకూడదు నాయనా, నువ్వు నలకూబరుడల్లే ఉన్నావు కనుకనా, నీకు రంభవంటిది రావడానికి! మనకున్నది రెండెకరాలు. దీనినిచూసి పెద్దకట్నం మాత్రం ఎవరిస్తారు? అయినా కట్నాని కాశపడకూడదు. వాళ్లెంత దబ్బిస్తే మన దరిద్రం తీరుతుంది? మన యోగం బాగుండాలి, మనమే సంపాదించుకోవాలి. శాంతిని చేసుకోవడం మంచిది. మనకు చేయితలిసినపిల్ల. పెద్దలమాట పెరుగన్నంమూట అనుకోకుండా, పాత చింతకాయ పచ్చడిక్రింద కొట్టిపారవేస్తున్నావు. పాతచింతకాయకూడా పథ్యానికి మంచిదే" అన్నది తులశమ్మ. తల్లిసుతరామూ ఒప్పుకోకపోయినా ఏలూరుదగ్గర 'గంగన్నగూడెం'లో ఒక పెద్దఎత్తు సంబంధంవాళ్లు పిల్లను చూసుకోవడానికి రమ్మంటే పెళ్ళిచూసివచ్చారు. "అమ్మా పిల్లను చిదిమి దీపం పెట్టుకోవచ్చు, అంత అందకత్తె. కంఠంలో చారకన్పిస్తుంది. ఏలూరులో యస్.యస్.యల్.సి చదివి ప్యాసయింది. అప్పట్లో ఏలూరులో కాలేజీ లేకపోవడంచేత చదువు మానింది. తల్లితండ్రులకు ఒక్కత్తే గారాబుల కూతురమ్మా!" అన్నాడు. "నాయనా! వియ్యానికిగాని, కయ్యానికిగాని సమానస్థాయీ ఉండాలి. పెద్దరాళ్ళక్రింద చేతులు పెడితే అవి లేవవు. వేళ్లు మాత్రం నలిగిపోతవి. అంత గొప్పయింటిపిల్ల మన యింట్లో ఎలా కాపురం చేస్తుంది? వాళ్ళతో తూగాలీ అంటే పెళ్ళి ఖర్చుక్రింద మన కున్నదికాస్తా ఊడుతుంది. మనం జీవితంతో జూదం ఆడకూడదు నాయనా!" అన్నది తులశమ్మ. "పిల్ల నాకు నచ్చిందమ్మా సినీమాస్టార్—అనుకో. ఆ జగన్మోహినిని నేను చేసుకోవడం నీ కిష్టం లేదా అమ్మా! నేను ఉద్యోగమే చేయనక్కరలేదు. వాళ్ళ ఆస్తిఅంతా మనదే కదమ్మా! సిరిరా మోకాలుఒడ్డడం మంచిదికాదు. నేను బాగుపడడం నీకిష్టంలేదా అమ్మా!" చివరిమాట తులశమ్మనుబాధించింది. అయినా ఇలా అంది. "ఆ గొప్ప సినీమాస్టారు, జగన్మోహిని నిన్ను ఎందుకు వరించిందా అనేదే నా సందేహం"

అమ్మా! ఆ పిల్లకళ్ళకు నేను అందంగా కనపడి ఉండవచ్చు. మనకులంలో బి.ఎ. ప్యాసయినవాళ్ళు తక్కువ కదమ్మా! దానికి వాళ్లు మోజుపడి ఉండవచ్చు. పిల్ల తెల్లజామపండల్లే ఉంటుందమ్మా! పేరు కుటిలకుంతల. క్రొత్తగా లేదా అమ్మా" "పేరేమీ సంసారపక్షంగా లేదే!" "అచ్చమ్మ, బుచ్చమ్మ పిచ్చమ్మ, చుక్కమ్మా లాంటిపేర్లు ఇప్పుడెవరూ పెట్టుకోవడంలేదు. అంతా మోడరన్, నీకు నోరు తిరగకపోతే 'కుంతల'అని

పించినా బాగానే ఉంటుందమ్మా" అది కాదు నాయనా! మన ఊరికి నా చిన్నతనంలో ఒక భోగముదివచ్చి ఆడింది. దానిపేరూ అదే. ఆ సంగతి జ్ఞాపకానికొచ్చింది" "కళావంతుల వ్యవస్థను మనప్రభుత్వం నిషేధించిన తర్వాత, వాళ్ళ అందమైనపేర్లన్నీ మనవాళ్ళేపెట్టుకుంటున్నారమ్మా! నీ కోడలి జుట్టు నొక్కులు నొక్కులుగా ఉంది. కొన్ని చోట్ల ఉంగరాలు తిరిగి, బలే అందంగా ఉంటుందిలే!" "జుట్టుమీదకూడా నీకంత వ్యామోహం కలిగేదాకా నీ మనస్సు వెళ్ళిందంటే నీకు నేను చెప్పేది ఏమీ లేదు. ఒక్కగాని ఒక్కకొడుకువి, ఎత్తరాని పరుగులు ఎత్తుతున్నావు. పరవిత్తాన్ని ఆపేక్షిస్తున్నావు, స్త్రీ విత్తమధమాధమం – అనికూడా నీకు తెలియడం లేదు. కాయా, కాదవలీ నీదేకదా! నే నెన్నాళ్ళు బ్రదుకుతాను? నీ కష్టంవచ్చి నువ్వు బాధపడుతుంటే చూడలేనసే మాట నేనెందుకు పడాలి? నీయిష్టం." అనేసింది తులశమ్మ.

పర్వతాలు తనకున్న రెండెకరాలు అమ్మేసి, పెళ్ళివారితో సమంగా తూగాడు. మోతేవారి సత్రంలో ఏలూరులో పెళ్ళి వైభవంగా జరిగింది. శాంతి కూడా పెళ్ళికి వచ్చింది. శాంతికి చీరా, రవికలగుడ్డా పెట్టాడు. ఆమె ఏడుస్తూ "బావా! నువ్వు నన్ను చేసుకోలేదన్న విచారం నాకులేదు. నీకుపట్టిన అదృష్టానికి నేను సంతోషిస్తున్నాను" అన్నది.

"శాంతీ! నువ్వు ఎంత మంచిదానివో నాకు తెలుసు, కాని—" ఆపైన మాట్లాడలేకపోయాడు. "పోనీలే బావా! నువ్వు సుఖపడితే నేను సుఖపడినట్టే." అని ముఖంతిప్పుకు వెళ్ళిపోయింది. ఆమె కళ్ళల్లో నీళ్లు తిరిగినై. పెళ్ళి సమయంలో మామ పర్వతాలుకు పదివేల రూపాయల కట్నం చదివించాడు. అనుకోకుండా మామ ఆపని చేసినందుకు పర్వతాలు ఏనుగెక్కాడు. పెళ్ళిలో తులశమ్మకుకూడా గౌరవంలో ఏలోపమూ జరుగలేదు. 'అక్కరకూడా అయిపోయింది. కుటిలకుంతల ఆ మూడు రోజులూ తన హొయలంతా చూపి పర్వతాలను ద్రవింపచేసింది. పర్వతాలు తన జన్మ ధన్యమయినదనీ, తల్లి మాటలువిని కుంతలను చేసుకునేఅవకాశం పోగొట్టుకునిఉంటే, జీవితం శుష్కంగా ఉండేదని అనుకున్నాడు.

కొన్నాళ్ళకు పండుగకు అత్తగారు పిలిస్తే మళ్ళీవెళ్ళాడుపర్వతాలు గంగిన్నగూడెం. తొలినాళ్ళ మర్యాదల్లో కుంతల పావుమర్యాదవే చూపడం గమనించాడు. ఒకటిరెండు రోజులు గడచినె కొద్దిరోజులలో వచ్చి కాపురానికి తీసుకువెడతానని భార్యతోఅన్నాడు. ఆమెదగ్గరగా వచ్చికూర్చుంది. పనిమనిషి సరసమ్మకు ఆయింట్లో పేరు సరిసి. అది గదిదగ్గర ఊడుస్తోంది. సరిసి కుంతలకంటె అయిదేళ్ళు పెద్దది. ఛాయలో కుంతలకేమీ తగ్గిపోదు. పెడకొప్పుపెట్టి దానిలో ఒక పెద్దపువ్వు పెడుతుంది. పనిచేసేటప్పుడు కూడా పరిశుభ్రమయిన చీరె కడుతుంది. అసలు పనికి వచ్చేటప్పుడే శుభ్రంగా స్నానంచేసి తల దువ్వుకునికాని రాదు. రూపాయిఅంత కుంకుమబొట్టు పెడుతుంది. అది చీపురుకట్ట పుచ్చుకోకపోతే వాళ్ళయింట్లో ఒకగౌరవస్థానం వహించినదానిగా బయటవాళ్లు అనుకోవచ్చు. మీకు మీఊళ్ళోఉన్నది తాటాకులపాక, విజయవాడలో ఉండేది రెండు అద్దె గదులలో. నేను కాపురానికేవస్తే, నా సామానుకే ఆరెండుగదులూ చాలవు. మీకేమో ఉద్యోగంలేదు. నేను వస్తే మీరు-చాలా ఇబ్బంది పడతారు. మనకక్కడ మంచి గదే ఉండదు. పెద్దఉద్యోగం వచ్చేదాకా వస్తూ పోతూండండేం! ఉత్తరాలు మాత్రం వ్రాయండి. మీ దగ్గరనుండి జాబురాకపోతే నాకు ఎల్లాగో ఉంటుంది అన్న కుంతలతో. "కొద్ది ఉద్యోగమే వస్తే?" అన్నాడు. "అదేమిటండీ మీరు బి.ఎ. మీకు పెద్దఉద్యోగమే వస్తుంది. రాకపోతేమాత్రం మనం బ్రతుకలేకపోతామా? మీరువచ్చి ఇక్కడే ఉండిపోతారు. అమాత్రం అన్నం పెట్టలేకపోములెండి" అని లాలిస్తూ చెప్పింది కుంతల. ఈ మాటలకు సరిసి ముసిముసి నవ్వులు నవ్వుకోడం చూశాడు. "నే


*With Best Compliments.*

Office : 74284
Phone : Resi : 74299
& 74385

**Sri Sivananda**
Industries

*Managing Partner :* **Maram Sivaramakoti**
*Manufacturers* : All kinds of Builders
Hardware & Stainless Steel Ware

**Labbipet : VIJAYAWADA-10.**

నిక్కడ ఉండిపోతే మా అమ్మ?" ఏం? వండుకు తినలేదా ఏమిటి? ఎప్పుడైనా వచ్చి పట్టెడుమెతుకులు తినిపోతుంది." నళినికి నవ్వాగలేదు పైటచెంగును వేళ్ళతో కరచుకుంటూ నవ్వాపు కుంటోంది. పర్వతాలు దానినికూడా గమనించాడు. ఒకవేళ తానిక్కడకువచ్చినా తవతల్లికిమాత్రం ఇక్కడ స్థానంలేదని తేలిపోయింది. ఈ సంబంధం చేసుకునే ముందు తల్లి చెప్పినమాటలన్నీ బుర్రలో మెదిలినై. వెంటనే "కట్నం పదివేలు చదివించారుకాని యివ్వడం జరగలేదు" అన్నాడు నసుగుతూ. అది మగవాళ్లూ మగవాళ్లూ మాట్లాడుకోవాలి. ఒకమాటు మాఅమ్మ మానాన్నతో ప్రస్తావిస్తే – మనం లిగాడే సంబంధం ఇచ్చామని అందరూ అనుకోకుండా ఒక కేక వేసాంకాని అది యిచ్చేదికాదు. కట్నం విషయం నిర్ణయం ఏమీ లేదుకదా–అని మానాన్న అన్నాడు. అయన్నడగండి ఆయన ఇచ్చేవాడూ, మీరు పుచ్చుకునేవారూ. మధ్య నాకేం తెలుస్తుంది? అయినా కట్నం తీసుకోవడం దురాచారం కదండీ! ఎడ్యుకేటెడ్ కట్నం తీసుకుంటారా?" ఈ మాటలతో కడుపు నిండిపోయింది. తనకున్న రెండెకరాలూ ఈపెళ్ళి వల్ల పోగొట్టుకోవడం – అన్నీ మనసులో మెదిలినై. అక్కడనుండి లేచాడు. మామదగ్గరకు వెళ్లాడు. "నేను ఒకషాపు పెట్టుకోవా లనుకుంటున్నాను, కట్నంసొమ్ము ఇప్పిస్తారా?" అన్నాడు. "అంత చదువు చదువుకుని కొట్టు పెట్టుకోవడమేమిటోయ్ అల్లుడూ! కొట్టుపెట్టుకుని దివాలా తీసినవారెందరో ఉన్నారు. వ్యాపారం వైశ్యులకేలాభిస్తే ఉద్యోగంఅనేది పెట్టుబడిలేనిదీ; హోదా ఉన్నదీ దానినిసంపాదించుకో" అన్నాడు మామ. "నాకు డబ్బు అవసరమండీ!" అని పీక్కునమిలాడు పర్వతాలు.

"అదేమిటయ్యా! మా దర్జాకోసం మేము అప్పుడొక కేకవేస్తే, దాన్నే పుచ్చుకు కూర్చుంటావా? నువ్వు ఏమయినా ఆశపి ఉన్నవాడవా కట్నం ఇవ్వ

# "ఇది కవిత కాదు"

సి. రాంబాబు

ఇది కవిత కాదు!
అనుకరణలో నవత
ఎక్కడైనా అందమైన
కవిత చదువుతే!
ఎప్పుడైనా హాయియైన
అనుభూతి కలుగుతే!
యింకెప్పుడైనా
సాటివాడు తోటివాడు
ఆక్రందన చేస్తే!
స్పందన కలిగి
అప్పుడప్పుడూ చదువుకున్న
కవితా స్రవంతిలో
దొరికిన (?) రత్నాలను తీసి
కాని

నాదికాని వరవడితో
నాకు వచ్చిన నచ్చిన
బుడి బుడి మాటల
పేర్పులతో కూర్పులతో
అల్లుకుంటున్న
పదమాలలివి.
సుమమాలలు కావివి.
మాటలు చెప్పే
మామూలు అర్థాలే యివి.

వ్రాసుకుంటున్నప్పుడున్న
భావావేశపు భావాలే యివి.
ప్రస్తుత ప్రపంచంలో
ప్రస్తుతమూ అప్రస్తుతమూ
కాని

భావనా లంపటంలో
అటుపై తరగతికి
యిటు క్రింది తరగతికి
చేరని మధ్యతరగతి
మనిషిలోని స్పందనలే యివి.
అందుకనే ఈ కవితలోని
భావార్థాలను
గూఢార్థాలను
ఎంచకండి!
దేశానికి సందేశం
యీ కవితకు ఓ ధ్యేయం
అంటగట్టకండి.
భావావేశపు అరణ్యంలో
భావాలకు మాటల మార్గాలు
తెలియని సరిక్రొత్త పథికుని
ప్రయాణపు సందో(దే)హాలే
యివి

దానికి మగవాడవు కాదూ! సంపాదించుకోలేవూ?" నరిసి అక్కడకుకూడా వచ్చి ఊడుస్తూనే ఉంది మెత్తని చీపురుతో. అది ఆ మాటలు వినడం గమనించాడు పర్వతాలు. ఈమాటలువిని ఆమె నవ్వలేదు. గంభీరంగా ఉంది. పర్వతాలు కడుపు నిండిపోయింది. అంటే దానిని గురించిన మాటలేవీ ఇక కడుపులో పట్టవన్నమాట! గోడనానుకుని ఒకచోట ఆలోచిస్తూ నిలబడిపోయాడు. అల్లుడు హోదా కాస్తా కుప్పకూలిపోయింది. ఎదురుగా నరిసి ఇతనివంక జాలిగా చూస్తోంది. సిగరెట్టుపెట్టె కొనుక్కురమ్మని దానికి డబ్బులిచ్చాడు. అది తెచ్చి పెట్టింది. సిగరెట్టు ముట్టించి దానికొక పావలా ఇచ్చాడు తెచ్చినందుకు. దాని ముఖం వికసించింది. కొంగున డబ్బులు ముడివేసుకుంది. "మీ యిల్లెక్కడ?" అన్నాడు. "ఈ సందుకు బాగా చివరుందండీ! రాతి గోడలూ ఆవుగడ్డికప్పు ఉంటాయి" "ఇందాక ఎందుకునవ్వావు?" "ఓయమ్మో! దొరగారూ! మిమ్మల్ని సూసికాదండి! మీరు దేవుడిలాటివోరు!"

ఇంతలో "నరిసీ!" అన్నకేక వినిపించింది. "అమ్మగోరు పిలుస్తున్నారు. ఎడతానండి! మీతోమాటాడితే మరి అనుమానిస్తారండి!" అని వెళ్ళిపోయింది.

"అమ్మగారంటే దీనికి భయంగా ఉంది. ఆ భయం వెల్లడించడంలో నిజం బయటకు వచ్చింది. ఇది నాతో మాట్లాడితే దాన్ని అనుమానించడ మేమిటి? ఇందులో ఏదోనిగూఢరహస్యం ఉన్నది! అందుకనే నవ్వి ఉంటుంది నరిసి. ఈ యింటిలో దీనికి తెలియని రహస్యాలుండవు. వాటిని ఛేదించాలి" అని నిశ్చయించుకున్నాడు. నరిసి వెంటనేవచ్చి "అమ్మగోరు పిలుస్తున్నారండి!" అన్నది. గదిలోకివెళ్ళి కుంతలపెట్టిన టిఫిన్‌కాఫీ తీసుకున్నాడు. "మీ నాన్నను సొమ్ము అడిగాను. నువ్వుచెప్పిన సమాధానమే చెప్పాడు" అన్నాడు "బాగుందమ్మా! నేనేమి సమాధానం చెప్పాను! మీరు నావారుకాబట్టి మావాళ్ళు అనుకున్న మాట ముందుగా మీచెవిని వేశాను." "కృతజ్ఞుణ్ని" "మీరు మనసులో ఏమీ పెట్టుకోకండి. మనంపెద్దవాళ్ళను అనుసరించి ఉంటే ఈఆస్తి అంతా మనమే అబ్బుకోవచ్చు" కుంతలకు లౌకికజ్ఞానం ఎక్కువ ఉన్నదని గ్రహించాడు పర్వతాలు.

సాయంత్రం నెమ్మదిగా నరిసియింటికి చేరాడు. "అయ్యగోరా! రండి! అని ఒకవిఱ్ఱు ముక్కాలు పీటవేసిందినరిసి. "నరిసీ! ప్రొద్దున ఎందుకు నవ్వావో చెప్పనేలేదు" అన్నాడు లాలనగా "సత్తె ప్రెమానికంగా మిమ్మల్ని గూర్చి కాదండి. అలానవ్వితే కళ్ళుపోవూ?" నన్ను గురించి కాదనితెలుసు. కాని ఎందుకునవ్వావో తెలుసుకోవాలనిఉంది" నరిసి తపటాయించింది. అది కుంతలకు నమ్మినబంటే అయినా, ప్రొద్దుటి ప్రసంగం విన్నతర్వాత దాని గుండెలో పర్వతాలుమీద జాలికూడా చోటుచేసుకున్నది. "అమ్మగోరుకాపరానికిరానంటే నవ్వొచ్చింది!" "రానని అనలేదే?" "అన్నదాని పెదకొడుకే మరేటి? వస్తానన్నారా?" "నన్ను వస్తూపోతూ ఉండమందికదా!" నరిసి నవ్వింది పర్వతాలు అమాయకత్వంచూసి. "ఎందుకు నవ్వుతున్నావ్?" "ఏంనేదులెండి."పర్వతాలు రొక్కించాడు. నరిసి కళ్ళు పెద్దవి చేసింది. "నాకు తెలియక అడుగుతాను! ఆలి ఉన్నచోట మొగుడా—మొగుడున్నచోట ఆలా?" తక్కువ అంతస్థువాళ్ళకు కూడా ఈ దేశంలో నీతిఎంత బాగా తెలుసును!—అనుకున్నాడు, "మాదిచిన్నయిల్లు కదా! ఉద్యోగం వచ్చినతర్వాత వస్తానందికదా!" నరిసి బారలు చాపుతూ, "ఆ! వస్తారు? చిన్నయిల్లని పెళ్ళాడేటప్పుడు తెలియదా? అప్పుడు ఇల్లఱికం వస్తానని ఒప్పందం చేసుకున్నారా?" "అసలు కాపురానికే రాదంటావా?" మళ్ళీ సర్దుకుంది. "ఎందుకురారులెండి, వస్తారేమో!" అన్నది సాగతీస్తూ నరిసి నవ్వు, సాగతీత పర్వతాలకు బాగాఅనుమానాన్ని కలిగించినై. అది అక్కడ బ్రతుకవలసినది కేవలం మర్యాద కోసం ఆ యింటిగుట్టును వెల్లడించదని పర్వతాలు ధ్రువంచేసుకుని, వదిరూపా

With best compliments from :

Shop : 76539
Phones : (M)Resi : 74640
(R) Resi : 72038

**Maheswari Jewellery Mart**

*Props* ; **Mohanlal, Ramachandra Saboo**

**Sivalayam Street : VIJAYAWADA-520001**

యలనోటుతీసి నరిపి మీదికివిసిరేశాడు. "ఇప్పుడుచెప్పు, అసలు రహస్యం"!

"రాస్యమేమీ నేదండి. మీ డబ్బు చూసే నా మొగుడింకోలా అనుకుంటాడండి".


"పిచ్చిదానా! మడిచి బొడ్డులో పెట్టేశెయ్ గమ్మున" అభిచారవగా అన్నాడు. ఆరోజున నరిసికి పదిరూపాయల అవసరం ఎంతయినాఉంది. అమ్మగారి మీద విశ్వాసంచేత తీసుకోనూ లేదు-అవసరం చేత వదులుకోనూలేదు,గా దాని పరిస్థితి ఉంది. పర్వతాలుమీద ప్రొద్దునే జాలి యేర్పడిన సంగతి అల్లాఉంచి ఇంటికి వచ్చి చెప్పమని బిగలాపడుతున్నాడు. "నా కూడు పడిపోతుందండీ!", అన్నది కొంత మెత్తబడింది కనుక ఆ రహస్యాన్ని ఇప్పుడులాగ లేకపోతే యిక జన్మలో లాగలేం, అనుకున్నాడు. పర్వతాలు, తెగించి ఆమెచేతిని తనచేతిలోకి కొని "నువ్వుచెప్పిన రహస్యం బయటకు రానివ్వను. ఒట్టు!" అనిచేతిలో చేయివేశాడు. నరిసికి నమ్మకం కలిగి, నోటును కొంగుచివరముడివేసి బొడ్డులో దోపుకుంది. "మరెలాగండి, చెప్పడం!" అని పర్వతాలువంక చూస్తూ అలా ఉండిపోయింది, చెప్పడానికిష్టం ఉన్నా, నోటితోచెప్పడానికి కష్టమయిన విషయమని పర్వతాలు గ్రహించాడు. ఆమె సందేహం విడిపోవడానికి వెంటనే ఆమె గడ్డం పుచ్చుకుని చెప్పమని బ్రతిమాలాడు. "దొరగోరూ! తమరుగొప్పోరు! నన్ను అట్టేబ్రతిమాలకండి. ఏమయినా సరే చెప్పేస్తా" అనిసిగ్గుపడుతూ నన్ను ముట్టుకోకండి. మీరు ముట్టుకుంటే నా ఒళ్ళు గరిపొడుస్తుంది" అన్నది. పర్వతాలుగడ్డం వదిలాడు, నరిసి "ఎల్లాచెప్పనండీ! మీరు ఉంకోపెళ్ళిచేసేసుకోండి" అనేసింది. తాను ఊహించినదానికంటే ఎక్కువ గాథేఉన్నదని పర్వతాలు కర్థమయింది.

"చేసుకుంటా కాని, నాకు అంతా చెప్పు. చెప్పకపోయావా— మళ్ళీ గడ్డం పుచ్చుకోవలసి వస్తుంది." "దొరా! మీకు దండాలు పళ్ళీమాత్రం ఆ పని సేయకండి, మీ పెళ్ళినాటికే అమ్మగారికి నెలతప్పి చాలా రోజులయిందండి" నిశ్చేష్టుడయాడు"ఇంతకీ ఎవడువాడు?" అని చాలా సాదాసీదాగా అడిగాడు. "ఎవడేటండీ! పాలేరుకాడుకండీ! ఎఱ్ఱగా పుల్లగా ఉంటాడు" మఱిప్రయత్నాలు ఏమి చేయలా?" "అమ్మానాన్నా చేత్తామంటే అమ్మగారే ఒప్పుకోలేదండి ఆణెచేసుకుంటా నంటుందేమో నాలీసని పాలేరుని పిల్చి నీకొడుకేవూళ్ళో కనబడితే చంపేస్తామన్నారండి. ఆడు పారిపోనాడు. ఆ పళంగా పెళ్ళంటూ చేసేశారండి అమ్మగారికి "ఈ పెళ్ళికెందుకు ఒప్పుకుంది?" "అదేటండీ! అల్లాఅడుగుతారు! రేపు బిడనుకంటే మొగుడోడుండాలి కదండీ!" "పారిపోయిన వాడికోసం ఏడుస్తూ కూర్చోలా?" అల్లా ఏడ్చేమడిసికాదండీ! అమ్మగారేకవ్వించి ఆణ్ణి లాక్కుంది. ఆడు పోయాడు. ఆడుకాకపోతేఉంకోడు! "ఇప్పుడెవరు?" "ఏలూరు కలకటేరు ఆఫీసులోగుమాస్తా ఇంకా ఆ దొరకుపెళ్ళికాలేదు. ఈ సాలే గూట్లో పడాడు. నరమాంసం రుచి చూసినా పులిలాంటి దండి మా అమ్మగోరు!" "ఎక్కడుంటాడు?" పాతవంతెన పక్కనందులో మేడమీదగదిలో అద్దెకుంటాడండి. ఆ యీడిలో ఒంటిగది మేడఅదేనండి! మీ పెళ్ళిఅయినతర్వాతే యీ యాపారం సాగిందండి! బాబూ యీ ఘువ్వారం అంతా ఒకసాలెగూడు!" "అయితే మొదటిది పొరబాటు, రెండవది అలవాటు అన్నమాట!" "అందుకనే మిమ్మల్నిమళ్ళీ పెళ్ళి చేసుకోమని సెప్పింది!" "వాళ్ళకు ఎల్లాకలిసిండి?" "సినిమాలొచ్చి పడాయి కాదండీ! ఓపాలి ఎల్లాం. దొంగమేతకుఅలవాటుపడగొడ్డు ఏ రాత్రో పలుపు తెంపుకు పోతుంది కాదండీ! హాలు దగ్గఱ తారసపడ్డాడు. పళ్ళు పులిసిపోయేటంత అందంగా ఉంటాడు. అమ్మగోరు కవ్వించింది,ఆయన 'సై' అన్నాడు. ఇంకేటి! ఆయన గదిలోకి వెళ్ళిపోయాం అంతే!" "ఇంట్లో వాళ్ళకి తెలుసునా?" "తెలిసినా ఒకటే, తెలియకపోయినా ఒకటే అమ్మగోరిది యిష్టారాజ్యం. మాటకు తిరుగులేదు. విన్నకూడా పోయిజాబట్టుకొచ్చేసినాను." "ఏదీ!" నరిసి సందేహించింది. పర్వతాలు మఱీ పదిరూపాయలిచ్చాడు. జాబుచదివాడు "ఇది నా దగ్గర ఉంచుకోనా" "అదురాసిందది మీ కేటి లాభం!



అల్లరికి కాకపోతే; అమ్మగారి గదిలో నెమలిబొమ్మ సొరుగులో చాలా జాబులున్నాయి చూసుకోండి. నా జాబివ్వను." పర్వతాలు రెండవమిండడి ఇంటిగుర్తులు క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. తెల్లవారకట్ట ఎవరితో చెప్పకుండా బయలుదేరి ఏలూరు చేరుకున్నాడు, సరిసిచెప్పినగుర్తు ప్రకారం ఆ మేడమీద గది దగ్గరకు వెళ్ళిపో డు. వాడిని చూడగానే సంకల్పం, ఎందుకు వచ్చిందో, చూసిన తర్వాత ఏమిచేయదలచుకున్నాడో ఏమీ ఆలోచించకుండానే ఆ పని చేశాడు.

ఆ వ్యక్తి తనతో కంకిపాడులో చదువుకున్న పానకాలే కావడం అతని కాశ్చర్యం కలిపించింది. పానకాలు పర్వతాలును ఆప్యాయతతో ఆహ్వానించాడు. ఆ ఆదరాన్ని చూడగానే సగం కోపం దానంతటదే తగ్గింది పర్వతాలుకు, తన వస్తువులో దోషం ఉన్నప్పుడు పానకాలును ద్వేషించడం దేనికనే భావం వచ్చింది. చిన్నతనంలో వాను అనేక విషయాలు మర్మం లేకుండామాట్లాడుకున్న స్నేహితులు. "ఎంతకాలానికి కలిశావురా? నువ్వెక్కడున్నావో ఇన్నాళ్ళనుండీ నాకు తెలియదు. నేను క్రొత్తగా ఇక్కడకు ఉద్యోగానికి వచ్చాను" అని, పానకాలు తన ఉద్యోగపు వివరాలన్నీ చెప్పాడు. "అవునుకాని నేనిక్కడున్నట్టు నీకెలాతెలుసు?" "దారిన వెడుతూంటే నీవు మేడమీద కన్పించావు. గదిలోకి వెడుతున్నావు, నువ్వేనాఅని అనుమానం కలిగిలోపలికు వచ్చేశాను. నువ్వే అయావు." "మంచిపనిచేశావు. నేను ఆఫీసుకు పోవాలి నువ్వు ఈ గదిలోనే ఉండిపో. ఎక్కడకూ వెళ్ళకు వెడితే ఒట్టు! నా హోటలు టిక్కట్టు ఇస్తాను. వెళ్ళి బుద్ధిగా భోజనంచెయ్యి. నేనువచ్చేదాకా గదిలో పడుకుని హాయిగా నిద్రపో! రాత్రి సినీమాకు వెడదాం. రెండురోజులుండు. సరదాగా కాలక్షేపం చేద్దాం" అని పానకాలువెళ్ళిపోయాడు, పర్వతాలు గదిలో వస్తువులన్నీ పరిశీలించాడు. పానకాలుకు పెట్టెలకు తాళాలున్నా వేయడం అలవాటు లేదు. పెట్టె తెరిచాడు, బట్టలమడతలలో కుంతల వ్రాసిన జాబులు కనిపించినై. చదివిన తర్వాత కుంతల సంతకంతో ఉన్న ఒక ముఖ్యమయిన జాబును తన జేబులో భద్రపరుచుకొన్నాడు. మిగిలినవి యదాతథంగా పెట్టివేసి. పానకాలుకు అనుమానం తగులకుండా సర్దివేశాడు. అలా చెయ్యడం తప్పని ఎంతోబాధపడినా. అలాచేయకుండా ఉండలేకపోయాడు. తనభార్యకృతజ్ఞతకు కుమిలిపోయాడు. సరిసిని మనస్సులో ఎంతో తనకు కను విప్పు కలిగించినందుకు అభినందించాడు. మొదటి మిండడిని కాని, రెండవమిండడిని కాని, కవ్వించినది, కుంతలేకనుక పానకాలుపై అతనికి ద్వేషంలేదు. పానకాలుకు ఆమె తన భార్యయని తెలియక వ్యవహరించడం కూడా అతడు గమనించాడు.




పానకాలు ఆఫీసునుండి వచ్చిన తర్వాతవాళ్లుఎన్నోవిషయాలు అరమరిక లేకుండామాట్లాడుకున్నారు. తన కామకలాపం విషయంకూడా, ఏమీ దాచకుండా పర్వతాలుకు చెప్పేశాడు. "ఆ పిల్లమగడు ఎవరు?" అని పర్వతాలు అడిగాడు, "కశ్చన ఎవడికితెలుసు? నేను అడిగితే ఎవడోమదరాసులోఉండేవాడని చెప్పింది, అంగన నమ్మరాదు– అనేపద్యం నా కెప్పుడూ జ్ఞాపకం ఉంటుంది. నేను ఆ మాటలు నమ్మలేదు. వాడెవ్వడయితేమనకేం? మనపని కడంలేదు." "ఇది ఎంతకాలం ఇల్లా జరుగుతుందని నువ్వనుకుంటున్నావ్?" "నేను ఏమీ అనుకోవడంలేదు. జరిగినంతకాలం జరుగుతుంది. బ్రదర్! నేనేమీ పూలునుకాదు. నేను ఆ వూళ్ళోకి వెళ్ళే అవకాశంఇంచుమించుగాలేదనేచెప్పాలి. ఎవరికయినా తెలిస్తే తోలు తీసేస్తారు. ఈ యింటివారితో సంబంధం లేకుండా, ఈ మేడమీద ఒంటి గదిలోకి కుంతల కొన్ని సమయాల్లో రావడానికి మాత్రం అవకాశంఉంది. వచ్చినప్పుడల్లా నాకొక వందరూపాలిచ్చిమరీ వెడుతుంది. మనమీద తీపిఉన్నంతకాలం యీ వ్యవహారం కుదురుతుంది. సాగకపోతేపోనీ! దీనిలో మనపెట్టుబడి ఏముంది? పుట్టినప్పటినుంచీ బ్రిగాడే మొగుడా? అని అది అనుకోవచ్చు. దంపినమ్మకు బొక్కిందేకూడు – అని, నేననుకుంటున్నాను. నేను ఎప్పుడో ఒకప్పుడు పెళ్ళి చేసుకోక తప్పదుకదా: చేసుకున్న మొగుణ్నే కన్నుకప్పిన దానికి టెంపరరీవాణ్ని కన్నుకప్పడం ఎంతసేపు? అది బాగా ఆరితేరినది. ఇంకా ఎవడయినా కంటికి ఎదురుగా కనిపిస్తేనన్ను వదిలేయడానికి దానికి క్షణంపట్టదు.

కుమ్మరి పురుగు లక్షణం నేలతొలవడం. ఒకచోట సాధ్యం కాకపోతే మరొక చోట తొలుస్తుంది. ఆ బుద్ధి పుట్టకుండానే ఉండాలి కాని, పుట్టకు పుట్టిన బుద్ధి పుడకలతో కాని పోదు. కాని, బ్రదర్! ఆ పిల్ల ఎంత బాగుంటుందనుకున్నావ్! నువ్వు చూస్తే వదిలిపెట్టవు. దానితో పొత్తు స్వర్గం అనుకో! ఇంకా నూతు బాగా, లత కుదరలేదు. క్రొత్త పొత్తు కదా! ఏదో బెరుకు బెరుకుగా నడుస్తోంది కథ. కుదిరిన తర్వాత మనం ఎలా చెబితే అలా వింటుంది. అప్పుడు నువ్వు కూడా ఒక ఛాన్సు చూసుకుందువు కాని లే!" బ్రదర్! అని అతడు మామూలుగా అన్నా, పర్వతాలు దానికి చాలా బాధపడ్డాడు. చివరి వాక్యం పానకాలు తనయందు ఇష్టంతోనే అన్నా, తన భార్య విషయం అలాంటి మాటలు వినవలసి వచ్చిందే-అని కుమిలిపోయాడు పర్వతాలు పైకి మాత్రం ఒక చిరునవ్వు నవ్వి, ఎల్లాగో ఒకరోజు ఉండి మరురోజు విజయవాడకు వచ్చేశాడు.

చెప్పదగిన సంగతులన్నీ తల్లి తులిశమ్మతో చెప్పాడు. ఆమె దుఃఖించింది. కాని, కొడుకును పల్లెత్తుమాట అనలేదు. కర్మబాబూ, కర్మ!" అని ఊరుకుంది. శాంతి తన తల్లిదండ్రులను చూడడానికి స్వగ్రామం వచ్చి హైదరాబాదు వెడుతూ దారిలో పర్వతాలు ఇంట్లో దిగింది. తులిశమ్మ ఆ అవకాశం చూసుకుని, తన కొడుకుకూ కోడలికీ పొత్తు లేదనీ, కోడలి ప్రవర్తన మంచిది కాదనీ, అందుకని మళ్ళీ పెళ్ళి చేయడానికి వేరే సంబంధాలు వెతుకుతున్నాననీ శాంతి చెవిని వేసింది, "నేను అందంగా లేననీ మా వాళ్ళు కట్నం ఇవ్వలేరనీ, బావ అప్పుడు నన్ను చేసుకోలేదు. పాపం! పొలమూ పోయింది, సంసారమూ పోయింది అని శాంతి నిట్టూర్చింది. "ఇప్పుడు చేసుకుంటాడు. ఒప్పుకుంటావా?" "బావను చేసుకుంటానని అనమను. చేసుకుంటానో లేదో!" "ఏమిరా!" అన్నది తులిశమ్మ. పర్వతాలు అంగీకారంగా తలఊపాడు. "అత్తా! మాయదారిది పోతే పోయింది! మా అమ్మకూ నాన్నకూ కబురు చేసి రప్పిస్తాను. ఇక్కడే కనకదుర్గ గుళ్ళో దమ్మిడీ ఖర్చు లేకుండా అయిపోతుంది. నేను అక్కడి నుండే సెలవు చీటీ వ్రాసేస్తాను. పెళ్ళికాగానే మనమందరమూ హైదరాబాదు వెళ్ళిపోదాం, నేను సంపాదిస్తున్నాకదా! మనకు తిండికేమీ లోపంలేదు, తర్వాత బావ ఉద్యోగం చేయాలనుకుంటే చేస్తాడు. లేకపోతే లేదు" "శాంతీ! నువ్వు ఎంతమంచి దానవే! మా వాడు మణిని గాజుపూస అనుకున్నాడు, గాజుపూసను మణి అని


# "కథ చెబుతా, ఊఁ కొడతావా"

కళాప్రపూర్ణ శ్రీమతి భానుమతి పాడిన పాట. పాటలోని మాటలు, వాటిభావము ఆ స్వరము. ఆ పాడేకంఠం. ఆవ్యక్తి యొక్క అనుభూతి. ఇవన్నీ కలిసి వినపడే ఆపాటహృదయంలో నిలిచిపోతుంది. మరీ మరీ వినాలనిపిస్తుంది. విన్నప్పుడెల్లా ఏవేవో మధురానుభూతుల్ని కల్పిస్తుంది.

అలాంటిదే బోధనగూడా. కుతూహలం కలిగించేది. అనుమానాలను సృష్టించేది-ఆన్సర్లు చెప్పేది. ముందుకు పోవాలనిపించేది. కదిలేది-కదిలించేది-కవిత్వం ఎలాగో బోధనగూడా అంతే-విజ్ఞానం జీవితంలో ఒక భాగంకాదు. జీవితాన్ని కప్పివేసే వస్త్రంగాదు, శరీరంలో ప్రవహించే రక్తంలాంటిది. మనం పీల్చేగాలివంటిది. అదేవిజ్ఞానం-అదే విద్య-అలాచేసేదే బోధన-బాధించటం అందరికి తెలుసు-లక్ష్యాన్ని సాధించటం బోధించటం -కొందరికే తెలుసు-పిల్లలతో సతమతమైపోయే ఇల్లాలుకు ఏమితెలుసు? పిల్లలను ప్రేమించటం తప్ప! వారు దారితప్పినప్పుడు భర్తనుసాధించటం తప్ప! ఉద్యోగంతో తీరికలేక-వృత్తిలో తోడులేక పైకిపోవాలనే తపన తప్ప భర్తకేమి తెలుసు,

అందుకే విద్యాలయాలు-కొన్ని ఆలయాలు మాత్రమే-విగ్రహారాధన-వ్యక్తిపూజ-దేవుడంటే ఉన్నంత భయం పిల్లలను చూసి! అలాకాక బోధించటంలో మెలుకువ నైపుణ్యం అవసరమైన క్రమశిక్షణ-అన్నీవున్న మీకై మీ పిల్లలభవిష్యత్తుకై ఆరాటపడేవికొన్ని విద్యాలయాలు మాత్రమే-

అటువంటి వాటిలో ఆంధ్రలో అగ్రశ్రేణి కళాశాల-

## రవి కళాశాల

బ్రాడిపేట - గుంటూరు. డైరెక్టర్ -పీ. సి. వి. యస్. ధన్ ఎం.ఎ.

అనుకున్నాడు." అన్నది తులశమ్మ. తాను బ్రదికి ఉండగా తనకొడుక్కి మళ్లీ పెళ్ళి అయినందుకు సంతోషించింది.

---

హైదరాబాదులో పర్వతాలుకు కూడా ఉద్యోగందొరికింది. దుష్టులను హైదరాబాదు పద్ధతిలో దరించడాని కలవాటు పడాడు. అయిదేళ్ళ తరువాత ఒకరోజున పర్వతాలూ, శాంతి ఒక థియేటర్‌లో సినిమా చూడడానికి వెళ్ళారు. పర్వతాలు ప్రక్క ఒక స్త్రీ, సినిమాలో న్యూసురీళ్ళు చూపిస్తుండగా వచ్చికూర్చుంది. సినిమా సగం అయింది. ఇంటర్వెల్‌లో లైట్లు వెలిగినై. ఆమె పర్వతాలుతో "మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుగా ఉంది. జాపకం రావడంలేదు" అన్నది. ఆమె సినిమా తారవలె మెరిసిపోతోంది. "ఎవరా?" అని పర్వతాలు ఆమెవంక పరీక్షగా చూశాడు, పోల్చాడు. "నాకూ అల్లాగే అనిపిస్తోంది. బహుశః కొద్దిరోజులు మనిద్దఱం ఒక ప్రక్కలోనే పడుకుని ఉంటాం" అన్నాడు. ఆమె గతుక్కుమంది. పరిశీలనగాచూసి, కంఠధ్వనిని బట్టికూడా పోల్చింది." ఎంతవారండీ మీరు! ఎన్నోజాబులు విజయవాడకు వ్రాశాను. ఏ సమాధానం లేకపోగా నా జాబులు కొన్నినాకే తిరిగివచ్చేవి. ఇంత ద్రోహంచేస్తారా? మీ ప్రక్క అమ్మాయి ఎవరు?" అని అడిగింది కుంతల. "నా భార్య" అని సమాధానం చెప్పాడు పర్వతాలు.

"చేసుకున్న పెళ్లాన్ని వదిలిపెట్టి దాన్ని ఉసూరుమనిపించి, మళ్ళీపెళ్లి చేసుకునే అధికారం మీకెవరిచ్చారు? పురుషుడనేవాడు స్త్రీపట్ల అనాదిగా అన్యాయం చేస్తూనే వున్నాడు. మిమ్మల్ని ఒక్కరినే అనవలసిన పనియేముంది? తోటి మహిళవుకదా! నీకయినా బుద్ధి ఉండక్కర్లా? పండంటి నా కాపురంలో నిప్పులు పోస్తావా?" అన్నది కుంతల.

శాంతి ఏమీ మాట్లాడలేదు.

"మీయిద్దరినీ కోర్టుకు లాగుతాను"

"కుటిలా, కుంతలా! తగు! ఇకతగు నువ్వు పానకాలుకు వ్రాసిన ప్రేమలేఖ నాదగ్గర భద్రంగా ఉన్నది. నువ్వు కోర్టుకే లాగు. దానిని నేను కోర్టులో దాఖలు చేయకపోతే నా పేరు పర్వతాలే కాదు."

కుంతల తెల్లబోయింది.

"మొగుడిని కొట్టి మొగసాలకెక్కి ఏడ్చినట్లుంది. నీపరువు నువ్వేడు నా బ్రతుకు నేను బ్రతుకుతాను. అంతేకాని, పిచ్చిపనులుమాత్రం చేయకు.

సాలెపురుగు గూడు అల్లుతుంది. కొన్ని నాదారి పురుగులు దానిలో ఇరుక్కుని చస్తాయి. బలిష్ఠమైన పురుగు ఎల్లాగో తప్పించుకుంటుంది పెనుగులాడి. తెలివిగల పురుగు దాని చాయలకే పోదు నీవొక సాలెగూడువు."

కుంతలకు మాట పెగలలేదు.

"ఓ మహాతల్లి! నువ్వూ ఆడదానివే నేనూ ఆడదానినే. వట్టిఆడది అయినంత మాత్రాన ఒరిగేదేమీలేదు. మంచిఆడది అనిపించుకోవాలి.

నువ్వు మంచిఆడది అనిపించుకుంటే నేను నీకు అడ్డంకాదు." అన్నది శాంతి.

కుంతల గ్రుడ్లనీరు గ్రుడ్ల కుక్కుకొని అక్కడనుంచి లేచిపోయింది.

